చీపురుపల్లిలో ఫ్లాగ్‌మార్చ్

విశాలాంధ్ర-చీపురుపల్లి: త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చీపురుపల్లి పట్టణంలో చీపురు పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖరావు నేతృత్వంలో సుమారు 50 మంది సివిల్ మరియు ఆర్‌పిఎస్‌ఎఫ్ సిబ్బందితో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ చీపురుపల్లి సిఐ షణ్ముఖరావు ప్రారంభించారు. శనివారం సాయంత్రం స్థానిక సర్కిల్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఫ్లాగ్‌మార్చ్ జి అగ్రహారం కొత్త అగ్రహారం మెయిన్‌రోడ్ రామాంజనేయ కాలనీ వంగపల్లిపేట కుమ్మరి కాలనీ ఆంజనేయపురం లావేర్ రోడ్డు మీదుగా సుమారు పదికిలోమీటర్ల మేరకు కొనసాగింది. కార్యక్రమంలో చీపురుపల్లి సిఐ షణ్ముఖరావు తోపాటు చీపురుపల్లి ఎస్ఐ కేకేకె నాయుడు ఆర్‌పిఎస్‌ఎఫ్ ఇన్స్పెక్టర్ ఎల్ఆర్ జాత్. ఎస్సై సత్యనారాయణ 50 మంది సివిల్, ఆర్‌పిఎస్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ పై పిఓలకు సంపూర్ణ అవగాహన ఉండాలి

- మాక్‌పోల్ అత్యంత కీలకం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎన్నికల ప్రక్రియ పట్ల ప్రిసైడింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి అన్నారు. ఈ ప్రక్రియలో ఏమైనా అనుమానాలు ఉంటే ఇప్పుడే నివృత్తి చేసుకోవాలని ఆమె కోరారు. పిఓలు, ఏపీఓలకు ఎస్.కోటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఎన్నికల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఓలు, ఏపిఓలకు అన్ని అంశాల పట్ల సమగ్ర అవగాహన ఉన్నప్పుడే ఓటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని స్పష్టం చేశారు. పిఓలు, ఎపివోలు విధి నిర్వహణలో పారదర్శకంగా, అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. వివిధ అంశాల పట్ల సంపూర్ణ అవగాహన ఏర్పడటానికి, ఎన్నికల కమిషన్ పంపించిన వీడియోలను కూడా చూడాలని సూచించారు. అలాగే శిక్షణకు వచ్చిన వారితో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు, చేసి వివిధ అంశాలను వివరించాలని అధికారులను ఆదేశించారు. ఓటింగ్ ప్రారంభించే ముందు మాక్ పోల్ అత్యంత కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. మాక్ పోల్ నిర్వహించకపోతే, ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ బూతులో కచ్చితంగా ఉదయం 5:30కే మాక్ పోల్ నిర్వహించాలని తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్ల కోసం ఉదయం 5:45 వరకు వేచి ఉండి, అప్పటికీ వారు రాని పక్షంలో మాక్ పోల్ పూర్తి చేయాలని సూచించారు. మాక్ పోల్ అనంతరం వివి ప్యాట్లను క్లియర్ చేయడం, సీల్ చేయడం, ఈవిఎంలను రీసెట్ చేయడం లాంటి ప్రక్రియను పూర్తి చేసిన అనంతరమే, సాధారణ ఓటింగ్ ప్రక్రియను మొదలు పెట్టాలని తెలిపారు. పోలింగ్ రోజున సమయ నిర్వహణ కీలకమని గుర్తు చేశారు. ఉదయం పోలింగ్ ప్రారంభమైన దగ్గర్నుంచే వేగంగా ఓటింగ్ నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారు. దీనివలన నిర్ణీత సమయానికి ఓటింగ్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. పోలింగ్ అనంతరం అవసరమైన

అన్ని పత్రాలను సంపూర్ణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పులు జరగకూడదని, రీపోల్ కి ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ జరుగుతున్నప్పుడు పోల్ డే మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ లో అవసరమైన వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత రిసెప్షన్ సెంటర్ వరకూ అదనపు పోలింగ్ సిబ్బంది కూడా పిఓలతో కలిసి రావాలని కలెక్టర్ ఆదేశించారు. పిఓలు, ఏపిఓలను వివిధ అంశాలపై ప్రశ్నించి, వారి అవగాహన స్థాయిని పరీక్షించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక కేంద్రాలను, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, ఇవిఎంలకోసం సిద్ధం చేసిన స్ట్రాంగ్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్.కోట రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, ఐదు మండలాల ఏఆర్వోలు, డిప్యూటీ తహశీల్దార్లు, సెక్టార్ అధికారులు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మంచి చేసే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రెండోసారి గెలిపించండి

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కులమత పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.శనివారం స్థానిక పురపాలక సంఘం పరిధిలో గల 14వ వార్డు అప్పయ్యపేటలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే శంబంగి నిర్వహించారు.ప్రతి గడపగడపకు వెళ్లి 2019 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ పేదలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్ రెడ్డి రావాలని,రాబోయే సార్వత్రికి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను జిల్లా పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు,వైస్ చైర్మన్లు చెలికాని మురళీకృష్ణ,గోళగాన రమాదేవి,పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు,జెసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు,వార్డు కౌన్సిలర్లు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధం : కిమిడి

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్రంలో గత ఐదేళ్లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిక ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శనివారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్యకర్తలు నాయకులు ప్రజలు అందరికీ బాగుంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల పని చేయాలని ఈ 30 రోజులు రాత్రింబవళ్లు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గద్దె దిగే వరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పోరా టం కొనసాగించాలన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు విసుగెత్తి పోయి ఉన్నారు అని కిమిడి అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎంత తొందరగా వస్తాయో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు అని ఆయన అన్నారు. అభివృద్ధి కోసం తపన పడే నాయకుడు చంద్రబాబు నాయుడు అని, చంద్రబాబు నాయుడు కోసం ప్రజలంతా శక్తి వంచన లేకుండా చిత్తశుద్ధితో అకుంఠిత దీక్షతో పనిచేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు చేసే పోరాటంలో ప్రజలందరూ అండగా నిలవాలన్నారు..మన అందరి కోసం దార్శనికుడు చంద్రబాబు పాలన రావాలన్నారు. నియంత అయిన జగన్ మోహన్ రెడ్డిని సాగనంపితేనే ఈ రాష్ట్ర ప్రగతి సాధ్యం అవుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంకాడ వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా



విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని డెంకాడ గ్రామ సచివాలయానికి సంబంధించి వైసీపీ మద్దతుగా 20మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను డెంకాడ సచివాలయం వద్ద పంచాయతీ సెక్రటరీకు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా నిశ్వార్ధంగా సేవలు అందిస్తున్న తమ పై టీడీపీ, జనసేన నాయకులు చేస్తున్న ఆరోపణలతో మనస్తాపం చెంది రాజీనామా చేసినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎంగా మరియు నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు ని మళ్లీ ఎమ్మెల్యేగా, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ మళ్లీ ఎంపీగా గెలిపించేందుకు మా వంతు కృషి చేస్తామన్నారు. మళ్లీ జగనన్నే వస్తారని, తమకు మళ్ళీ వాలంటీర్లుగా నియమిస్తారని వారు తెలిపారు.

ఫీజుల పేరుతో విద్యార్థులను మానసికంగా వేధిస్తే ప్రత్యక్ష ఆందోళన తప్పదు ..

ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్, జిల్లా కార్యదర్శి కోట అప్పన్న

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో ఉన్న పలు కార్పొరేట్ , ప్రైవేట్ విద్యా సంస్థలు యాజమాన్యాలు ఫీజులు పేరుతో విద్యార్థులను వేధిస్తే ఆయా విద్యా సంస్థల ముందు ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న హెచ్చరించారు. వివిధ స్కూల్స్ లో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ఫీజులు కట్టడం లేదని విద్యార్థులను పాఠశాలల బయట నిలబెట్టి. ఫీజులు కట్టనిదే హాల్ టికెట్లు ఇవ్వమని మానసికంగా ఇబ్బంది పెట్టడం దుర్మార్గమన్నారు. మండుటెండలో విద్యార్థులనుబయట నిలబెట్టడం వలన విద్యార్థులుమానసిక ఒత్తిడికి గురైతే తరువాత జరిగే పరిణామాలకు ఆయా స్కూల్ యాజమాన్యాలు బాధ్యత వహించాలని అన్నారు. ఏదైనా ఫీజులో పెండింగ్లో ఉన్నట్లయితే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి యాజమాన్యాలకు రావలసిన ఫీజులు రాబట్టుకోవాలి తప్ప. ఏమీ తెలియని విద్యార్థులను ఫీజుల కోసం వేధిస్తే. యాజమాన్యాలకు వచ్చే లాభం ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికే స్కూల్స్ బుక్స్. యూనిఫామ్స్. హాస్టల్స్ ఫీజ్ పేరుతో విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు డబ్బులు గుంజుకుంటున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని...? ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఏదైతే ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తు న్న కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి : దళిత జెఏసి నాయకులు

విశాలాంధ్ర-వంగర: నేడు(ఆదివారం) జరపనున్న అంబేద్కర్ 134 వ జయంతిని విజయవంతం చేయాలని దళిత బహుజన ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి మజ్జి గణపతి, ఉత్తరాంధ్రా దళిత అధ్యక్షులు మజ్జి గణపతి రావు కోరారు.ఆదివారం నాడు మండలంలో లక్ష్మింపేట, వంగర గ్రామాల్లో భీమ్ జయంతి ని జరుపనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయలని కోరారు. భారత రాజ్యాంగ పితామహుడు" డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న జరుపుకుంటారు. 1891-జన్మించిన అంబేద్కర్ భారత రాజ్యాంగం ప్రధాన రూపశిల్పి మాత్రమే కాదు, స్వతంత్ర భారతదేశానికి మొదటి న్యాయ మంత్రి, న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, సంఘ సంస్కర్తగా వివరించారు."అంటరాని వారిపై వివక్షను రూపుమాపడానికి స్త్రీలు, కార్మికుల హక్కుల కోసం పోరాడటానికి అతను తన జీవితాన్ని అంకితం చేశాడు. అందుకే ఆయన జన్మదినాన్ని 'సమానత్వ దినోత్సవం' అని కూడా అంటారు.

మెట్టవలసలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన ప్రచారం

విశాలాంధ్ర-బొబ్బిలి: జనసేన బిజెపి టిడిపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) చేపట్టిన ఎన్నికల ప్రచారానికి గ్రామాల నుండి విశేష స్పందన లభిస్తుంది. శుక్రవారం రాత్రి మెట్టవలస గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఓటర్లు ఎన్నికల అభ్యర్థి బేబీ నాయన కు బ్రహ్మరథం పెట్టారు. శనివారం మండలం లింగంవలస, కింతలవాని పేట గ్రామాలలో స్థానిక నాయకులు సుంకరి శేఖర్, సుంకరి భార్గవ్, కింతలిరాము, బొంతలకోటి నాగు, వెన్నెల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి మంచి స్పందన లభించింది. నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు . ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ , చింతాడ ఎంపీటీసీ కర్రి తవిటినాయుడు ,రంగరాయపురం ఎంపీటీసీ ప్రతినిధి చొక్కాపు.నారాయణరావు, చిత్రకోటబొడ్డవలస ఎంపీటీసీ ప్రతినిధి కునుకు.శివ ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కునుకు.కృష్ణమూర్తి, కోమటిపల్లి ఎంపిటిసి ప్రతినిధి గొట్టాపు.సత్యనారాయణ, స్టేట్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ గుంట.తాతబాబు, పిరిడి గ్రామ వైస్ ప్రెసిడెంట్ మరడ.సాయి శంకరరావు ,బిజెపి బొబ్బిలి మండలపార్టీ అధ్యక్షుడు తాడ్డి.ఈశ్వరరావు, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె.వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అలమండ టీడీపీలో చల్లారని వర్గపోరు

తగ్గేదిలేదంటున్న కోళ్ళ, గొంప వర్గాలు

విశాలాంధ్ర-జామి: మండలంలోని రెండవ అతిపెద్ద పంచాయతీ, రాజకీయంగా కీలకమైన అలమండ గ్రామంలో తెలుగుదేశంపార్టీ వర్గపోరును ఎదుర్కొంటోంది. స్థానికంగా దివంగత రాజకీయ కురువృద్ధుడు లగుడు సింహాద్రి అంతా తానై దశాబ్దాలపాటు పాలన సాగించారు. ఆయన మరణాంతరం టీడీపీకి ఆయన కుటుంబ సభ్యులు పెద్దదిక్కుగా మారారు. అయితే ఇంతలో టీడీపీలో టిక్కెట్ కోసం పోరు జరగడంతో లగుడు సింహాద్రి కుమారుడు లగుడు రవికుమార్ గొంపకృష్ణ వైపు మద్దతు పలుకగా, సింహాద్రి అన్నదమ్ముని కుమారుడు లగుడు అప్పలనాయుడు(డోలుబాబు) కోళ్ళ లలితకుమారి వర్గంవైపు నిలిచారు. దీంతో గ్రామంలో టీడీపీ రెండువర్గాలుగా చీలిపోయింది. అయితే తాజాగా అభ్యర్థి పోటీలో ఉన్న కోళ్ళ లలితకుమారికి టిక్కెట్ ఖరారు కావడంతోపాటు ఇండి పెండెంట్‌గా పోటీకి దిగిన గొంపకృష్ణ సైతం కలిసిపోయి పార్టీ అభ్యర్థిగా ఉన్న లలితకుమారిని గెలిపించేందుకు కృషి చేస్తున్నారు. ఇదంతా బాగానే ఉన్నా స్థానికంగా రెండువర్గాలుగా విడిపోయిన మండల, గ్రామ స్థాయి నేతలు మాత్రం కలిసేందుకు ఆసక్తిచూపడం లేదు. ఆత్మీయ కలయిక పేరుతో సమా వేశాలను పెట్టినా వచ్చేందుకు అంగీ కరించడం లేదు. అందుకు ఉదాహరణగా అలమండలో శుక్రవారం రాత్రి జరిగిన లగుడు రవికుమార్ ఇంట్లోని ఆత్మీయకలయికను చెప్పుకోవచ్చు. ఈకలయికకు కోళ్ళలలిత కుమారి, గొంపకృష్ణలు సైతం హాజరయ్యారు. అలాగే గొంపకృష్ణ వర్గీయులు పూర్తిగా హాజరయ్యారు. కానీ కోళ్ళ వర్గీయులు మాత్రం అంతంత మాత్రంగా హాజరుకావడం చర్చనీయాంశంగా మారింది. మరీ ముఖ్యంగా అలమండలోని మరోవర్గంగా ఉన్న డోలుబాబు వర్గీయులు పూర్తిగా ఈసమావేశాన్ని బహిష్కరించారు. లగుడు రవికుమార్ ఇంటికి తాము వచ్చేది లేదంటూ నేరుగా ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలితకుమారికే చెప్పడం విశేషం. తాజా సంఘటనతో అలమండలో టీడీపీలో రెండువర్గాలు ఉన్నట్లుగా తేటతెల్లమయింది. ఈసమస్యను ఏవిధంగా అధిష్టానం పెద్దలు పరిష్కరిస్తారో వేచి చూడాలి.

అభివృద్ధి జరగాలంటే టీడీపీని గెలిపించండి

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్.కోట పట్టణంలోని గాంధీ నగర్ కాలనీలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లలితకుమారి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి అభివృద్ధిని మర్చిపోయిందని విమర్శించారు. అందుకే అభివృద్ధి జరగాలంటే తప్పకుండా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నారై ఎమ్మెల్యేకి అవినీతి తప్ప ప్రజల బాధలు పట్టవని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎస్.కోట పట్టణ కేంద్రంకి రైతు బజార్, డంపింగ్ యార్డ్, పవర్ సబ్ స్టేషన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లు, రోడ్లు, ఆసుపత్రితో పాటు కొన్ని వందల నిధులతో చాలా అభివృద్ధి చేశానని తెలిపారు. సుధారాణి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకురాకుండా.. ఉన్న పరిశ్రమలను తరిమేసుందని ఆరోపించారు. సంక్షేమ పథకాలు అంటూ వాటి కోసం అప్పులు చేశారని తెలుగుదేశం హయాంలో పరిశ్రమలు అనేకం వచ్చాయని అందుకే మరిన్ని పరిశ్రమలు రావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కావాలన్నారు. ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి కోళ్ల లలిత కుమారి, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ ని గెలిపించాలని అభ్యర్థిం చారు. అనంతరం నాయకులతో కలిసి ఆ ప్రాంతంలోని ఇంటిం టికి వెళ్లి కూటమి అధికారం లోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు. నియోజకవర్గ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, గ్రామ టీడీపీ, జనసేన నాయకులు ఇంటింటికి తిరుగుతూ బాబు సూపర్ 6 మ్యానిఫెస్టోలో యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించడం లేదా నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి, స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000, ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకి నెలకు రూ.1,500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చంద్రన్న భీమా 10 లక్షలు, 50 ఏళ్లకే 4000/- పెన్షన్ వంటి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమానాజీ, వసంత సత్యారావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీవిస్ నాయుడు, సీనియర్ నాయకులు కె.మల్లేశ్వరరావు, కాపుగంటి వాసు, చక్కా కిరణ్, వసంత వెంకటరమణ, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఈవిఎంల కేటాయింపు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల లోని ఇవిఎం గోదాములో నిర్వహిస్తున్న ఇవిఎంల కేటాయింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి శనివారం పరిశీలించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఈవిఎంలను వివిధ నియోజక వర్గాలకు ఇప్పటికే కేటాయించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో కంప్యూటర్ ఆధారంగా కలెక్టరేట్లో శు క్రవారం ఈ ఎంపిక జరిగింది. దీనిలో నియోజకవర్గాలకు వచ్చిన ఇవిఎంల సీరియల్ నంబర్ల ప్రకారం, వాటిని ఆయా నియోజకవర్గాల వారీగా వేరుచేసి, స్కానింగ్ చేసే కార్యక్రమం ప్రస్తుతం జరుగుతోంది. ఈ ప్రక్రియనే కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇవిఎమ్స్ నోడల్ ఆఫీసర్ బి.ఉమాశంకర్, డిఆర్డిఏ పిడి ఏ.కళ్యాణ చక్రవర్తి, నెల్లిమర్ల తాశిల్దార్ రామరాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ, డిఆర్డిఏ, అర్.డబ్ల్యు.ఎస్. సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బల్లంకి బానాదిలో ఎమ్మెల్యే కడుబండి గ్రామ సందర్శన

విశాలాంధ్ర-వేపాడ: నేడు(ఆదివారం) సాయంత్రం 5 గంటల మండలం లోని బల్లంకి, బానాది గ్రామాలలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గిబాబు తెలిపారు.కావున మండలంలో వివిధ హోదాలలో వున్న చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీ, జడ్పీటీసీలు, సర్పంచ్ లు ఎంపీటీసీలు, కన్వీనర్ లు గృహసారధు లు,బూత్ కమిటీ సభ్యులు,ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్ర మంను విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

చోరీ సొత్తు స్వాధీనం - ఇద్దరు మహిళలు అరెస్టు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయ నగరం పట్టణం సంతకాల బ్రిడ్జి వద్ద ఆటో ఎక్కి, కలెక్టరేట్ జంక్షన్ వద్ద ఆటో దిగిన సబ్బవరం మండలం టెక్కలిపాలెం గ్రామానికి చెందిన మంచాడ సునీతను ఏప్రిల్ 12న ఆటోలో ప్రయాణించిన ఇద్దరు మహిళలు త్రోసివేసి, ఆమె చేతిలో ఉన్న హ్యాండ్ బ్యాగుతో సహా 9 తులాల బంగారు ఆభరణాలు తీసుకొని, అక్కడ సందుల్లోకి వెళ్లిపోయినట్లుగా ఏప్రిల్ 13న వన్ టౌన్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా వన్టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఎస్సై జే.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో క్రైం పోలీసులు విచారణ చేపట్టి, నేరంకు పాల్పడిన ఇద్దరు మహిళలను వంగర మండలం పోతుల గుమ్మ గ్రామానికి చెందిన ఆవుల పార్వతి, కొత్తవలస 202 కాలనీకి చెందిన గంటా మీనా గా గుర్తించారు. నిందితులు చోరీ సొత్తును అమ్మేందుకు పట్టణంలో ఈ రోజు తిరుగుతుండగా అరెస్టు చేసి, వారి వద్ద నుండి 9 తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేసినట్లుగా సిఐ బి.వెంకటరావు తెలిపారు. ఫిర్యాది సునీత బొబ్బిలి తన అక్కగారి కుమారుడి నిశ్చితార్థం కు వెళ్ళే క్రమంలో కే.ఎల్.పురంలో ఉన్న తన అక్క కూతురి ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కినట్లుగా ఆయన తెలిపారు. నేరం జరిగి, ఫిర్యాదు చేసిన 5 గంటల వ్యవధిలోనే వన్ టౌన్ క్రైం బృందం నిందితులను గుర్తించి, అరెస్టు చేసి, రికవరీ చేసినందుకు గాను విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిఐ బి.వెంకటరావు అభినందించారు.

15న భోగాపురంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-భోగాపురం: ముక్కాం 11కెవి ఫీడర్ పరిధిలో చెట్టు నరికివేత కార్యక్రమం అమలుచేయడానికి నిర్ణయించిన కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ ఏఈ షేక్ మస్తాన్ వలీ తెలిపారు. ఈ నెల 15 న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు ముక్కం, ముంజేరు, రామచంద్ర పేట, కొంగవాని పాలెం, మెట్ట సబ్బన పేట, నందిగాం,తోటపల్లి, దిబ్బల పాలెం, చేపల కంచేరు ,మిరాకిల్ కళాశాల,బమ్మిడి పేట, గాబువాని పేట,కొండ్రాజు పాలెం, జగ్గయ్య పేట గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందని తెలిపారు.

నవరత్నాలతో పేదలకు ఆర్థిక స్వావలంబన

డిసిసిబి చైర్మన్ వివి చినరాము నాయుడు

విశాలాంధ్ర-వేపాడ : వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో నిరుపేదలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తు న్నారని డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు అన్నారు. మండలంలోని అరిగిపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి ఆయన ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గిబాబు ఆధ్వర్యంలో చామలాపల్లి గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాలు పథకాలు అందించామని మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటే మరిన్ని పథకాలు అందుతాయని కావున వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావుని ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని గెలిపించుకునే బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సేనాపతి అప్పారావు,ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, నిరుజోగి వెంకటరావు. మండల యువజన అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను,ఎంపీటీసీలు తోండవరపు వెంకటరమణ, రాయవరపు రాజీవ్,ఆయా గ్రామాల సర్పంచులు దుల్ల లక్ష్మీ సన్యాసిరావు, కోలా సతీష్, నాయకులు కండిపల్లి పెదనాయుడు, బూసరి సింహాచలం నాయుడు జనపరెడ్డి హరిబాబు, మమ్ములూరి వెంకటరావు, వంటాకు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

15 న ఉపకరణాలు నిర్ధారణ..

విశాలాంధ్ర-బాడంగి: ఈ నెల 15న రాష్ట్ర పథక సంచాలకులు మరియు విజయనగరం కలెక్టర్ వారి ఆదేశాలప్రకారం రామభద్రపురం భవిత కేంద్రంలో దివ్యాంగులకు మెగా సహాయ ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించనున్నారని బాడంగి ఎంఈఓలు లక్ష్మణదొర,రాజేశ్వరి,ప్ర త్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాడంగి మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 18 సంవత్సరాల లోపు చిన్నారులకు సమగ్రశిక్ష, ఆధ్వర్యంలో తనిఖీలు చేయనున్నట్లు పేర్కొన్నారు.శారీరక వైకల్యం, స్పర్శలేకపోవడం,వినికి డి లోపంతో ఇబ్బంది పడుతున్నవారు సదరం, ఆధార్,రెండు ఫోటోలతో హాజరైతే వారికి తనిఖీచేసి వీల్ చైర్ ట్రై సైకిల్,వినికిడి యంత్రాలు రొలేటర్ వంటి పరికరాలకు ఎంపిక చస్తారని ఈ అవకాశాన్ని దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సవాల్ ను స్వాగతిస్తున్నాం!

డిసిసిబి మాజీ చైర్మన్ కాళ్ళ గౌరీ శంకర్



విశాలాంధ్ర -విజయనగరం అర్బన్: విజయనగరం నియోజ కవర్గ శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో చేసిన సవాల్ ను స్వాగతిస్తున్నామని డిసిసిబి మాజీ చైర్మన్ కాళ్ళ గౌరీ శంకర్ అన్నారు. శనివారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయ నగరం పట్టణంలో ఎర్రచెరువు, రాజమన్నార గోపాల స్వామి దేవాల యంలో ఉన్న భూములు, దాసన్నపేట వద్ద గల నవాబ్ చెరువులను ఆయన అనుచరులతో ఆక్రమణ చేశారన్నారు. గడ్డలను కప్పి వ్యాపారం చేస్తున్న వ్యక్తి శాసనసభ్యులు వీరభద్ర స్వామి అని తెలిపారు. గతంలో నిర్వహించిన రోటరీ క్లబ్ మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో విసిరిన సవాల్ కు నేను రోటరీ క్లబ్ మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ వారికి ఈ విషయంపై దర్యాప్తు చేయాలని లిఖితపూర్వకంగా లెటర్ పంపించడం జరిగింది. ఇదేవిధంగా శాసనసభ్యులైన వీరభద్ర స్వామి రోటరీ క్లబ్ మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ వారికి లెటర్ వ్రాయగలరా అని నిలదీశారు. ఆక్రమణలు శాసనసభ్యులు నేరుగా చేయరు వారి అనుచరులతో చేయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాడు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో గోభ్యాం గ్రామ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: గాదాపు సత్యనారాయణ, భవాని దంపతుల కుమారుడు గాదాపు హరీష్ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 462/470 అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. విద్యార్థికి తల్లి తండ్రులు, వైసీపీ నాయకులు కదుబండి రమేష్ నాయుడు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

CHANGE OF NAME

MY name **BHAGHYAVATHI** is wrongly entered in GREF Records of my husband PRASAD DOLAI my correct name is **BHAGYAVATHI DOLAI**. In future I may be known by this name. AFFIDAVIT IN AP 78064658418195W Resident of Flot No. 402, DNK Lalitha Enclave, Old Kamavanipalem, Krishna devaraya Nagar, Old Gajuwaka, Visakha patnam Dist-530026

జోరుగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో బొబ్బిలి నియోజకవర్గం తెర్లాం మండలం నెమలంలో జోరుగా ఎన్నికల ప్రచారం చేసిన ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, వైస్ ఎంపిపి చేపేనా సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే తనయుడు యువ నాయకులు శంబంగి శ్రీకాంత్ జెడ్పీటిసి ప్రతి నిధి రామారావు, బోను అప్పలనాయుడు, సర్పంచ్ నరసింహులు నాయకులు కార్యకర్తలు అభిమానులతో పాటు ఇంటింటికీ వెళ్లి మళ్ళీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ గెలిపించుకునేందుకు ప్రజలు అందరూ సిద్దంగా వుండాలినీ కోరారు.

ప్రభుత్వ కళాశాలల ఇంటర్ ఫలితాలు చూసి రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాలి : లోక్‌సత్తా

విశాలాంధ్ర-బొబ్బిలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిన్న విడుదలయిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థుల ఫలితాలు చాలా దారుణంగా ఉన్నాయని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు ప్రశ్నించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న వారిలో ప్రథమ సంవత్సరంలో 62%, ద్వితీయ సంవత్సరంలో 42 శాతం మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఇంటర్ పరీక్షలలో రాష్ట్ర వ్యాప్తంగా 10,02,150 మంది హాజరవగా 6,63,584 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 3,29,528 మంది అంటే 78శాతం , మొదటి సంవత్సరం విద్యార్థులు 3,34,056 మంది అంటే 67% ఉన్నారు. మన విజయనగరం జిల్లాని తీసుకుంటే ప్రథమ సంవత్సరం 62 శాతం, ద్వితీయ సంవత్సరం 70శాతం తో రాష్ట్రంలో 19 వ స్థానంలో ఉంది. ఇదీ మన మంత్రి జిల్లా పరిస్థితి. మనం గమనించినట్లయితే ప్రభుత్వ కళాశాలల్లో ఓ పక్క ప్రవేశాలు తగ్గిపోతుండగా, చేరిన వారిలోనూ పాస్ అవుతున్న వారి సంఖ్య దారుణంగా పడిపోతుందని ఆరోపించారు.ప్రభుత్వ కళాశాలల్లో చదివే వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద వర్గాల పిల్లలే. వారికి నాణ్యమైన విద్యను అందించి పై చదువులకు పంపించాల్సిన బాధ్యత సర్కారు బాధ్యత కాదా...? ప్రశ్నించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పాఠాలు చెప్పే అధ్యాపకులు కరువయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 84 కళాశాలల్లో రెగ్యులర్ అధ్యాపకులు లేకుండానే ఒప్పంద, అతిథి అధ్యాపకులతో నెట్టుకొస్తున్నారు. అన్ని కళాశాలల్లో కలిపి 6,116 పోస్టులు ఉండగా వీటిల్లో పనిచేస్తున్న రెగ్యులర్ అధ్యాపకులు 2,010 మంది మాత్రమే. రెగ్యులర్ అధ్యాపకులను ఆయా కళాశాలల్లో నియమించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినా పట్టించుకోకపోవడం దారుణం. పిల్లల చదువుకోసం ఎంత ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది, మీ చదువులకు నాది పూచి అని చెప్పిన మన ముఖ్య మంత్రి ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీకి స్వస్తి పలికారు. పాఠ్యపుస్తకాలు లేకుండా పేద పిల్లలు ఎలా చదువుకుంటారని కనీసం ఆలోచించలేదు. డబ్బున్న వారు తమ పిల్లలని కార్పొరేట్ కళాశాలల్లో చదివించుకుంటారు. మరి పేద పిల్లల పరిస్థితి ఏంటని ప్రభుత్వం ఆలోచించకపోవడం బాధాకరం. కనీసం రాబోయే ప్రభుత్వం అయినా ప్రభుత్వ కళాశాలల మీద దృష్టి పెట్టి పేద విద్యార్థులకు మంచి ప్రమాణాలతో కూడిన కళాశాల విద్యను అందించే ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.

టిడిపిలో చేరిన వైసిపి యువ నాయకుడు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కోళ్ల రాంప్రసాద్

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్ర మైన వేపాడ గ్రామానికి చెందిన యువ నాయకుడు బాజంకి లక్ష్మణ రావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం రాత్రి జయహో బిసి సభ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరగా ఆయన చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువ నాయకుడు భాజంకి లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాల వలన రాష్ట్ర యువత రోడ్డున పడ్డారని, అలాగే మెగా జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేసి నేటికీ ఉద్యోగాలు తీయక పోవడం వలన యువత ఆర్థిక ఇబ్బందులకు గురై మతుపానీయాలకు బానిసలు అవుతున్నారన్నారు.ఈ మేరకు రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే కంపెనీలు తీసుకొచ్చి రానున్న రోజుల్లో 20 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకోవడం మంచి పరిణామమని అందుకే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నానని,అలాగే గ్రామంలో యువత అందరితో కలిసి కట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నిరుజోగి దాలినాయుడు, రంభ శంకర్రావు, సూరిదేముడు, బంగారు నాయుడు, లతోపాటు మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, గోగాడ జగన్నాథం నాయుడు, సేనాపతి గణేష్, అప్పారావు, భోజంకి మహేష్,వి.జగ్గు బాబు నిరుజోగి అమ్మతల్లి నాయుడు తదితరులు ఉన్నారు.

ఓటు వేద్దాం..ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం

రిటైర్డ్ సూపరింటెండెంట్ డా. త్రినాథరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నిర్భయంగా ఓటు వేద్దాం.. ప్రజా స్వామ్యాన్ని గెలిపిద్దాం అని రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.త్రినాథ రావు పిలుపునిచ్చారు. ఎస్.కోట పట్టణంలో దేవి బొమ్మ జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఓటరు అక్షరాస్యత వేదిక ఆధ్వర్యంలో 18వ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లను చైతన్యవంతులను చేసేందుకు గాను శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటింగ్ శాతాన్ని పెంచడానికి భారత్ ఎన్నికల కమిషన్ చేస్తున్న కృషికి తోడుగా కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని వేదిక ముఖ్య సలహాదారు ప్రముఖ వైద్యులు డాక్టర్ త్రినాధరావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మనం ఓటు వేద్దాం భారత రాజ్యాంగాన్ని గౌరవిద్దాం. మనం ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం అనే నినాదాలు చేశారు. డాక్టర్ త్రినాధరావు మాట్లాడుతూ ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా వారి మనస్సాక్షిగా.. వారికి నచ్చిన పార్టీకి నచ్చిన అభ్యర్థికి తప్పనిసరిగా ఓటు వేయాలని ఓటర్లను చైతన్యవంతం చేసే విధంగా ఓటరు అక్షరాస్య వేదిక కార్యక్రమాలు చేపట్టడం నా చేతుల మీదుగా కరపత్రం రిలీజ్ చేయడం ఆనందంగా ఉందన్నారు. వేదిక వ్యవస్థాపకులు దొడ్డి సూర్యా రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవని, ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అని, ప్రజలకు జవాబుదారీతనంతో పారదర్శకంగా పనిచేసే మంచి ప్రభుత్వాలు రావాలన్నా.. ప్రజలకు సేవకులుగా పనిచేసే మంచి నాయకులు రావాలన్నా మన ఓటే ప్రధానమని గుర్తు చేశారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసి ఓటరుగా మనం గెలుద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది చంద్రశేఖర్, వేదిక ప్రతినిధులు వి. సన్యాసప్పుడు, లంక సాంబమూర్తి, సిహెచ్ రామకృష్ణ, పి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కే కొండలరావు, జగ్గారావు, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి జి ధనుంజయ్, ఆటో రిక్షా సంఘ నాయకులు పాల్గొన్నారు.

చీకటిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శనివారం చీకటిపేట, పెదపాలవలస, పూనువలస, జే. కొత్తవలస, గ్రామాల్లో టిడిపి, జనసేన, బిజేపి ల ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఉమ్మడి అభ్యర్థి అయినా బేబీ నాయన(ఆర్‌కెకెకె రంగారావు), తెంటు లక్ష్మునాయుడు చీకటిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని, ప్రతి ఇంటికి వెళ్లి కోరుతున్న బేబీనాయన, వీరితో పాటు ఆ గ్రామా సర్పంచ్ మూడడ్ల పార్వతి, చీకటి చంద్రునాయుడు, కిరణ్, గ్రామ టిడిపి కార్యకర్తలు, పలు గ్రామాల నుంచి వచ్చిన కింద స్థాయి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పోగిరి ఎలక్షన్ ఎలక్షన్ చెక్‌పోస్టులో 25 కేజీల వెండి పట్టివేత

విశాలాంధ్ర-విజయనగరం: రాజాం మండలం పొగిరి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఎలక్షన్ చెక్పోస్ట్లో 25 కేజీల వెండి సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మోహన్రావు తెలిపారు. విశాఖపట్నం నుంచి పాలకొండ వెళ్తున్న ఆర్టీసీ బస్సును తనిఖీ చేయగా సుమారు రూ.20 లక్షల విలువ చేసే 25 కేజీల వెండి ఎలాంటి పత్రాలు లేకుండా తరలించడంతో పోలీసులు వ్యక్తిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

వైకాపా నేతలకు సన్మానం

విశాలాంధ్ర -సోంపేట: ఈ మండలంపలాసపురం గ్రామంలో దత్తాత్రేయ స్వామి వారి ఆలయ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా శనివారం విచ్చేసిన వైకాపా ప్రముఖులకు గ్రామస్తులు ఆలయం దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైసీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ నర్తు నరేంద్ర, స్థానిక ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు తదితరులకు జెడ్పీటీసీ తడక యశోద, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దుద్ది ధర్మారావు తదితరుల ఆధ్వర్యంలో దుశ్శాలువలు కప్పి మెమెంటోలు అందించి సత్కరించారు.

మాక్ పాలీసెట్ పరీక్షకు హాజరవ్వండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోటకు చెందిన లక్ష్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆదివారం (ఏప్రిల్ 14)న మాక్ పాలీసెట్ పరీక్షకు ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు హాజరుకావాలని లక్ష్య ఫౌండేషన్ నిర్వాహకులు చీమలపాటి శర్మ, అజ్జాడ నరేష్, వెంపడాపు ఈశ్వర రావు, బండారు మోహన్, రహీమ్ షేక్‌లాల్ పిలుపునిచ్చారు. శనివారం నాడు వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో "లక్ష్య ఫౌండేషన్" ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శృంగవరపు కోట, లక్కవరపుకోట, కొత్తవలస, గంట్యాడ, వేపాడ, జామి మండలానికి చెందిన "ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదివిన విద్యార్థులు" మాత్రమే ఈ పరీక్ష రాయడానికి అర్హులని తెలిపారు. ఈ ఆదివారం (ఏప్రిల్ 14)నాడు ఎస్ కోటలో చైతన్య జూనియర్ కాలేజీలో మాక్ పాలీసెట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్రి పవిత్ర లహరి, మంద సత్య సాయితి ఆర్థిక సహకారంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి 5,000(ఐదు వేలు), ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి 3,000(మూడు వేలు), తృతీయ స్థానం సాధించిన విద్యార్థికి 2,000(రెండు వేలు), నాలుగో స్థానంలో నిలిచిన విద్యార్థికి 1,500(పదిహేను వందలు), ఐదో స్థానంలో నిలిచిన విద్యార్థికి 1,000(వెయ్యి)రూపాయలు, మరియూ ఆరు నుండి పది స్థానాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు వీటితో పాటు మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో, షీల్డ్, ధ్రువపత్రాలను అందజేస్తున్నట్లు లక్ష్య ఫౌండేషన్ నిర్వాహకులు చీమలపాటి శర్మ, అజ్జాడ నరేష్, వెంపడాపు ఈశ్వరరావు, బండారు మోహన్, రహీమ్ షేక్ లాల్ తెలిపారు. ఈ ఆదివారం (ఏప్రిల్ 14) న జరగబోయే మాక్ పాలిసెట్ పరీక్ష కు హాజరు కాబోయే ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉదయం 8గంటలకు తన పదవ తరగతి పరీక్షల హాల్ టికెట్లను తప్పనిసరిగా తీసుకురావాల్సిందిగా కోరారు.

జట్లు కట్టి వస్తున్న తోడేళ్ల గుంపును తరిమికొట్టండి

జెడ్పిటిసి వలిరెడ్డి శిరీష నాయుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి : పట్టణం, 138 బూత్ పరిధిలో వైస్సార్సీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారంలో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం కోసం సిగ్గు లేకుండా జట్లుకట్టి వస్తున్న తోడేలు గుంపును తరిమికొట్టాలని చీపురుపల్లి జడ్పిటిసి వలిరెడ్డి శిరీష నాయుడు అన్నారు. జనం కోసం నిలబడ్డ జగన్ వస్తేనే సంక్షేమం సాగుతుందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్ కి మద్దతు ఇవ్వాలని జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. శనివారం చీపురుపల్లి లోని సచివాలయం 5 పరిధిలో 138 బూత్ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం భాగంగా శివాలయం వీధి, మసీద్ వీధి, హైస్కూల్ రోడ్డు, బజారు వీధి, మెయిన్ రోడ్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో విజయనగరం జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి మరియు జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగగిరి సుధారాణి స్థానిక నాయకులు పాల్గొన్నారు. 138 బూత్ లో ఉన్న ఓటరులు అందరిని ప్రత్యేకంగా కలిసి దూరంగా ఉన్న వాళ్ళు ను చరవాణి ద్వారా సీఎం జగన్మోహన్ రెడ్డి సాగిస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలనకు మద్దతుగా త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణ, విజయనగరం పార్లమెంట్ సభ్యులుగా బెల్లానా చంద్రశేఖర్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్నారు అని మీ రెండు ఓట్లును ఒకటి ఎమ్మెల్యేకు, మరొకటి ఎంపీకు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించమని ప్రతి ఒక్కరినీ కోరారు. కార్యక్రమం లో విజయనగరం జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి మరియు జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వార్డు మెంబెర్ కుప్ప రాంబాయి, బుంగ కనకేశ్వర రావు, ప్రభాత్ కుమార్, చంద్రశేఖర్ గుప్త, అద్దురి కృష్ణ, రొబ్బి దాలయ్య, రొబ్బి మహాలక్ష్మి, అద్దురి భారతీ, నారాయణ శెట్టి సోమేశ్, అశోక్, అబ్బాస్, పోటోజు సన్యాసి రావు, బోనేల నాగేంద్ర, బుంగ సంతోష్, వినోద్, ఊలపల్లి బసన్న, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సింగిల్ విండో సిస్టం ముసుగులో అడ్మిషన్లు చేస్తున్న ఆయా విద్యాసంస్థలపై చర్యలు చేపట్టండి

ఏపి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్ యాదవ్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో కొన్ని విద్యాసంస్థలు సింగల్ విండో సిస్టం ముసుగులో అడ్మిషన్లు చేస్తున్న ఆయా విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి సాయికిరణ్ యాదవ్ డిమాండ్ చేశారు.పట్టణం స్థానిక పోల్ బాగ్ జంక్షన్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నూతన విద్యాసంస్థలను ఏర్పాటు చేయడానికి అలాగే ప్రస్తుతం ఉన్న విద్యా సంస్థలను రెన్యువల్ చేయడానికి ఈ సింగిల్ విండో సిస్టం ని తీసుకురావడం జరిగిందని అయితే దీన్ని కొంతమంది అధికారులు కొంతమంది విద్యాసంస్థల యాజమాన్యాలు దీనిని అలుసుగా తీసుకొని పూర్తిగా నిర్మాణం కూడా అవ్వని భవనాలకు అనుమతులు వచ్చాయని చెప్పి అడ్మిషన్లు చేస్తున్నారని, ఒక డోర్ నెంబర్ అనుమతిస్తే మరొక డోర్ నెంబర్ మీద అనుమతులు తీసుకొని వేరొక డోర్ నెంబర్ పై నడుపుతున్నారని ఆరోపించారు.ఫైర్ సేఫ్టీ అనుమతి పత్రం కూడా ఇందులోనే కలిపి వేయడం వల్ల ప్రస్తుతం ఉన్న భవనాన్ని చూడకన్నా వేరే డోర్ నెంబర్ ని ఉన్న భవనాన్ని చూసి అనుమతులు జారీ చేయడం వల్ల విద్యార్థుల ప్రాణాలతో చలగాటమాడే పరిస్థితి వస్తుందని తెలిపారు. అలాగే ప్రభుత్వాన్ని మోసం చేసి నిబంధనలను పాటించుకున్న విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం అనేది చట్టరీత్యా నేరమని అన్నారు ఇందులో భాగంగానే శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ అని చెప్పి నిర్మాణం దశలో ఉన్న భవనాన్ని చూపించి అడ్మిషన్లు చేస్తున్నారని కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో అడ్మిషన్లు చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇన్ని జరుగుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులకు కనిపించడం లేదా...? కనిపించి చూసి చూడనట్లు వదిలేస్తున్నారా..? అనేది అర్థం కావడం లేదని తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మణికుమార్, సతీష్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తులనే గెలిపించాలి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని 2వ డివిజన్ పూల్ బాగ్ పరిధిలో ఆప్కో భవన్ నుండి జరిగిన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఆయనకు స్థానికులు, వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. మహిళలు హారతులు ఇచ్చి విజయ తిలకాలను దిద్దారు. అడుగడుగునా ప్రజలు నీరాజనం పట్టారు. అభివృద్ధి ప్రదాతకు వందనం అంటూ స్వాగతం పలికారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తులనే గెలిపించాలని తద్వారా నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా పయనించేందుకు అవకాశం ఉంటుందని కోలగట్ల వీరభద్ర స్వామి ఓటర్లను అభ్యర్థించారు. మరోసారి అవకాశాన్ని ఇస్తే సమస్యలను నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బండారు ఆనంద్ బాబు,మాజీ కౌన్సిలర్ పిన్నింటి చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన సాగిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దీంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు నేరుగా అందాయన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందడంతో ప్రజల్లో సంతోషం వ్యక్తం అవుతుం దన్నారు. ఇదే స్ఫూర్తితో మరోసారి వైసీపీకి అవకాశం ఇచ్చినట్లయితే అభివృద్ధి సంక్షేమాన్ని మరింతగా మెరుగు పడుతుందన్నారు. నగరంలో మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేసిన ఒకే ఒక్క వ్యక్తి కోలగట్ల వీరభద్ర స్వామని కొనియాడారు. వాలంటరీ, సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పాలన గత పాలకులు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామి సంపూర్ణ సేవలు అందించారని అభివర్ణించారు. రహదారుల విస్తరణ, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, పట్టణ సుందరీ కరణ, తాగునీటి సౌకర్యాన్ని కల్పించారని గుర్తు చేశారు. పట్టణానికి దాహార్తి సమస్య తీరనిదిగా ఉండేదని అటువంటి పరిస్థితుల్లో 11 వాటర్ ట్యాంకులను నిర్మించి, 585 ఇంటర్ కనెక్షన్ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చారని అన్నారు. కావున మరోసారి ఆయనకు అవకాశం ఇచ్చినట్లయితే మరింత అభివృద్ధి సంక్షేమం ప్రజల చెంతకు చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయటమే ధ్యేయం

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స మంత్రి బొత్స

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రంలో అభివృద్ధి కావాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. శనివారం నాడు కొండలావేరు గ్రామంలో ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ప్రజలును ఉద్దేసించి మంత్రి మాట్లాడుతూ సంక్షేమాన్ని చూసి మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను ఆయన కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థను సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే పాలన అందే విధంగా, మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే ఈ ఘనత దక్కుతుందని ఆయన అన్నారు. ఆరోగ్యపరంగా పేద ప్రజలకు 25 లక్షల రూపాయలు ఆరోగ్య బీమా వర్తించినట్లుగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారు అని అన్నారు. దీంతో పేదవాడికి ఎంతో మేలు జరుగుతుందని ఉద్దేశ్యముతో ఆయన ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు ఆయన అన్నారు. అలాగే నాడు- నేడు ద్వారా కార్పొరేట్ స్కూల్ లు దీటుగా పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, పేద ప్రజల పిల్లలకు స్కూల్ బ్యాగులు పుస్తకాలు, బట్టలు ఇంగ్లీష్ మీడియం చదువుకునే అవకాశాన్ని తీసుకొచ్చారని మంత్రి అన్నారు. ఇలాంటి కార్యక్రమాలన్నీ మరలా అమలు అవ్వాలంటే మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వాలన్నారు. కాబట్టి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ప్రజలను ఉద్దేశించి ఆయన కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా టిడిపి నాయకులు గ్రామాలు లో కల్లబొల్లి మాటలు చెబుతారని ఆ మాయ మాటలు నమ్మొద్దు అని, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని ఓటర్లను ఉద్దేశించి అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ట్లాడుతూ అర్హత ప్రామాణికంగా తీసుకొని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా తమ బ్యాంకు ఖాతాలోకి జమ చేయబడడం జరుగుతుందని, అలాగే అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కాబట్టి మన రాష్ట్రానికి మరల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావాలని పిలుపునిచ్చారు.కాబట్టి తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లు ఉద్దేశించి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ బొత్స సందీప్ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపూరి వెంకటరమణ రాజు, కోట్ల వెంకట్రావు, తాడ్డి వేణుగోపాలరావు, బూర్లె నరేష్, కె శివరామకృష్ణ ప్రసాద్,సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర -జలుమూరు: స్థానిక మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ గణేశ్ పట్నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్లైన్లో ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తులు అందించాలని కోరారు. అలాగే ఆరో తరగతి అడ్మిషన్లకు సంబంధించి ఈ నెల 21వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్లైన్లో హాల్ టికెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

జలియన్ వాలాబాగ్ దురాగతంలో మరణించిన వారికి నివాళులు

విశాలాంధ్ర -చీపురుపల్లి: జలియన్ వాలాబాగ్ దురాగతం జరిగి నేటికి 105 సంవత్సరాలయింది. అ పోరాటంలో భారతీయులు సుమారు వేయి మందికిపైగా మరణించారు. మరణించిన వారికి చీపురుపల్లి జి.అగ్రహారం ప్రభుత్వ పాఠశాలలోని ప్రజా గ్రంథాలయం ఆవరణలో ఆశయ యూత్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. దీనిపై విద్యార్థులు చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ భారతదేశంలో వ్యాపారం కోసం వచ్చిన బ్రిటీష్ వారి తర్వాత ఇక్కడే తమ రాజ్యాన్ని స్థాపించి క్రూరమైన పాలన కొనసాగించారన్నారు. బ్రిటీష్ వారి దురాగతాలకు ఎదురు తిరిగి రొమ్ము విరిచి భారతీయులు పోరాటం చేశారు. శాంతిమార్గాన్ని గాంధీ ఎంచుకుంటే..అహింసా వాదాన్ని సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, అజాద్ చంద్రశేఖర్ లాంటి వారు ఎంచుకొని మొత్తానికి బ్రిటీష్ వారిని 1947 న తరిమేశారు. అయితే భారతీయులు చేసిన పోరాటంలో జలియన్ వాలాబాగ్ దురంతం అత్యంత దురదృష్టమైన సంఘటన. పంజాబీలకు ముఖ్యమైన వైశాఖీ ఉత్సవం సందర్భంగా వేలాదిమందిని 1919 ఏప్రిల్ 13న జనరల్ డయ్యర్ ఆదేశాలతో కాల్పులు జరిపారు. జాతీయ బ్రిటిష్ సైన్యం ఈ తోటలోకి చొరబడి నిరాయుధులైన జనంపై విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డారని అన్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించాలి

జెడ్పీటీసీ ప్రతినిది, వైసీపీ మండలాధ్యక్షులు కరణం

విశాలాంధ్ర-వంగర : మండలంలో శ్రీహరిపురంలో జెడ్పీటీసీ ఎన్నికల ఇంటింట ప్రచారం నిర్వహించారు. శ్రీహరిపురం గ్రామంలో వైయస్సార్కాంగ్రెస్పార్టీధ్యు జెడ్పీటీసీ ప్రతినిది కరణం సుదర్శన రావు ప్రచారం నిర్వహిస్తూ వైసీపీ ఎం ఎల్ ఏ,ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.జగనన్నకు ఓటేసి రాజాం నియోజక వర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ ను, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇంటింట ప్రచారంలో ముఖ్యమంత్రి జగన్ హన్ రెడ్డి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లను కోరారు.పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందించిన ఘనత ముఖ్యమంత్రి దేనన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ రామా రావు మాస్టర్ శాసుబిల్లి బలరాం నాయుడు,గారసిమ్మినాయుడు, విష్ణు ఎంపీటీసీ జోగి నాయుడు,శ్రీహరిపురం అర్ అర్ కాలనీ సర్పంచ్ సత్య రావు, నీలయ్యవలస సర్పంచ్ రామారావు, రెడ్డిబాబు, బంటు దుర్గారావు, గుడివాడ లక్ష్మీనారాయణ, యజ్జల రాము, శ్రీను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న మణిదీప్ నాయుడు, బద్దు ప్రదీప్ నాయుడు



విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ మండలంలోని గొల్లగాం, గంట్లం గ్రామాలలో రాష్ట్ర ఐటీ వింగ్ జోనల్ ఇంచార్జి బద్దుకొండ మణిదీప్ నాయుడు మరియు నెల్లిమర్ల నియోజకవర్గ యువజన నాయకులు బద్దుకొండ ప్రదీప్ నాయుడు శనివారం నాయుకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. మే 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్దించారు. ఉపాధి హామీ కూలీలకు మరియు ఇంటింటికి వెళ్లి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. వైసీపీని గెలిపిస్తే వచ్చే ఐదేళ్ళలో మరింత మెరుగ్గా పాలనను అందిస్తారని తెలిపారు. మీ ఇంటికి నేరుగా సంక్షేమ పథకాలు రావాలంటే మరల ముఖ్యమంత్రి గా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని గెలిపించుకోవాలని కోరారు. మీకు ఇచ్చిన రెండు ఓట్లులలో ఒకటి నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బద్దుకొండ అప్పలనాయుడు కి, రెండో ఓటు పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌కి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసు వైస్ ఎంపీపీ తమ్మినాయుడు సర్పంచ్లు రమణ రాజు అప్పలనాయుడు మెంబర్లు, గ్రామ పెద్దలు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజలకు అండగా నిలిచిన జగన్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించండి

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి మండలం అలజంగి పంచాయతీ పరిధిలో ఆర్తివలస గ్రామంలో, పెరిపి పంచాయతీ కెల్లపాలెం గ్రామంలో ఉపాధిహామీ పని ప్రాంతంలో వైసీపీ ఎన్నికల ప్రచారం జరిగింది. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన సీఎం జగన్ కి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, విజయనగరం జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, బెల్లానవంశీ కృష్ణ, కోరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై ఓట్ వేసి జగన్మోహన్ రెడ్డి గారిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు.చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుగా బొత్స సత్యనారాయణ, విజయనగరం పార్లమెంట్ సభ్యులుగా బెల్లాన చంద్రశేఖర్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయుచున్నారు కావున మీ రెండు ఓట్లను ఒకటి ఎమ్మెల్యేకు, మరొకటి ఎంపీకు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించమని ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల జీవన విధానంలో మార్పు రావాలన్న, వారి ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెంది మహిళలు సమాజంలో గౌరవ ప్రాధంగా జీవించాలన్న, బడుగు బలహీనవర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని వారి జీవన విధానంలో మార్పురావాలన్న ఈ రాష్ట్రంలో అవ్వా తాతలు, వికలాంగులు,వితంతువు లుకు మళ్ళీ వాలంటీర్ ల ద్వారా ఇంటి ఇంటికి పెన్షన్‌లు తీసుకుని వచ్చి ఇవ్వాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి ని చెయ్యాలని కోరారు, మళ్ళీ జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన వెంటనే జులై నెల నుంచి ఇంటి ఇంటికి వాలంటీర్ ల ద్వారా పెన్షన్ లు పంపిస్తామని తెలిపారు. ఈ రాష్ట్రం లో అవినీతి లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చెయ్యాలని కోరారు, కార్యక్రమంలో చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, విజయనగరం జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, అలజంగి సర్పంచ్ రఘుమండ త్రినాథ్, పెరిపి సర్పంచ్ కోరాడ పృథ్వీ, ఎంపీటీసీ కరణం చిన్నంనాయుడు, కోరాడ నారాయణరావు, రామలింగాపురం మాజీ సొసైటీ అధ్యక్షులు రేవల్ల సత్తిబాబు, ముళ్లు ఈశ్వరరావు, బవిరి రవి, రాము, మాలక్షుమునాయుడు, మంగరాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ మొండేటి కిషోర్, ఆగత గణపతి, బుంగ సంతోష్, దబ్బాడ ఆనంద్, నాగచైతన్య, ఆకుల వినోద్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.